

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,9 నవంబర్ 2025

8 పేజీలు


## 11న ఆగిరిపల్లిలో

# మెగా జాబ్ మేళా

### - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఈనెల 11 వతేదీన అగిరిపల్లిలో మెగా జాబ్ మేళా నిర్వహించి 1135కి పైగా నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసుపార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఈనెల 11వ తేదీ మంగళవారం ఉదయం 9నుండి నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా 1135 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గాను 17 కంపెనీలకు సంబందించిన ప్రతినిధులు

- తరువాయి 2లో..

# పోలవరం జిల్లా లేనట్టేనా?

### - ప్రత్యేక గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలని వినిపిస్తున్న డిమాండ్




**ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లా సూర్యబ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలోనే కొత్త జిల్లాల ఏర్పాటుకు తెరతీసింది. అంతేకాకుండా కొన్ని నియోజకవర్గాలను, కొన్ని మండలాల ను మళ్లీ పాత జిల్లాల్లో కలిపే ప్రయత్నం చేస్తోంది. ప్రజల నుండి విజ్ఞాపనలు వచ్చాయనే కారణంతో, ఆయా జిల్లా కలెక్టర్ల సిఫారసుతో, జిల్లాల ఏర్పాటు విషయమై ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నివేదిక అందజేసింది. సోమవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో కొత్త జిల్లాలఏర్పాటు,నియోజకవర్గాల మార్పులు చేర్పులు,పాత జిల్లాల్లో కలిపే అంశం, మండలాలను కూడా విలీనంలో మార్పులు తదితర అంశాలను ఆమోదించనుంది.

ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరంను కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారు. కొత్త జిల్లా ఏర్పడితే పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కారం అవుతాయని ఏలూరు జిల్లాలోని పోలవరం నియోజకవర్గంలో గల ఏడు మండలాల ప్రజలు, నాయకులు, ఏవిధంగా తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని విలీన మండలాల ప్రజలు భావించారు. అయితే మంత్రివర్గ ఉప సంఘం చర్చించిన అంశాల్లో పోలవరం కొత్త జిల్లా ఏర్పాటు గురించి చర్చించిన దాఖలాలు కనిపించలేదు. దీనిని బట్టి పోలవరం జిల్లా ఏర్పాటుకు మరికొంత సమయం పడుతుందా? అసలు పోలవరం కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తారా ? అనే చర్చ జరుగుతోంది. కాగా పోలవరం ప్రత్యేక గిరిజన జిల్లా ఏర్పాటు చేసి ఆదివాసీ స్వతంత్ర సమరయోధుడు పూరెం సింగరాజు దొర పేరు పెట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోడే సీతారామయ్య కోరారు. సోమవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల

- తరువాయి 2లో..

## అక్రమ ఇసుకను

## సీజ్ చేసిన పోలీసులు



**కుక్కునూర్,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని సీతారామ నగరం గ్రామపరిధిలోని కిన్నెరసాని వాగులో నుంచి తెలంగాణకు చెందిన దేగల తిరుమల రావు,నిరుడు సతీష్ టియస్ 28 టీఏ 7940ట్రాక్టర్లో ఇసుకను

- తరువాయి 2లో..

## వేముల దీవి పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని వేములదీవి వెస్ట్ పంచాయతీ గ్రేడ్ 2 కార్యదర్శి ఏసు ప్రకాష్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్లో 967 ఇంటి పన్నులకు ఒకే ఫోన్ నెంబర్ నమోదు చేయడంతో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించిన ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ విషయాన్ని పంచాయతీల విస్తరణ అధికారి కే నాగేంద్ర కుమార్ ధ్రువీకరించారు

## ప్రతి ఒక్కరూ నడక,సైక్లింగ్,యోగాకు

# సమయం కేటాయించాలి

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి






**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఫిట్ ఇండియా" కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం విష్ణు కళాశాల వద్ద "ఫిట్ ఇండియా - సైక్లోథాన్" కార్యక్రమానికి జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ విష్ణు కాలేజీ నుండి జువ్వలపాలెం అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ఐదు కిలోమీటర్ల మేర కొనసాగింది. ఈర్యాలీలో జిల్లాకలెక్టర్ చదల వాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు స్వయంగా సైకిల్ తొక్కిచివరివరకు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఫిట్ ఇండియా - సైక్లోథాన్" సైకిల్ ర్యాలీని నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెలా శారీరక దారుద్యానికి ఏదోఒక కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగు తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం జరుగుతుందన్నారు. నడక, సైక్లింగ్ యోగ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి సూచనల మేరకు

- తరువాయి 2లో..

## తెలంగాణకు ఇసుక తరలిస్తున్న

# రెండు లారీలు సీజ్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రా నుంచి తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు .మండలంలోని లక్ష్మీపురం సమీపంలో జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో ఒక లారీని తనిఖీ చేయగా ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించమని తెలిపారు. ఇసుకతో ఉన్న మరో లారీ జీలుగుమిల్లికి చేరుకోగా తనకి చేయగా కొవ్వూరు సమీపంలోని ఇసుక ర్యాంప్‌ల నుంచి తాడువాయికి ఇసుక తరలింపు పేరుతో బిల్లులు తీసుకున్న రెండు లారీలు జీలుగుమిల్లి మీదుగా తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి రెండు లారీలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు నమోదు చేసినట్లు ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

# “చేయూత” నిస్వార్థ సేవలు ఆదర్శనీయం

**– చేయూత పేరులోనే సహాయం ఉంది**
**– సీఎం చంద్రబాబు ఆశయం పేదరిక నిర్మూలన**
**– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సమాజానికి నిస్వార్థంతో సేవలు అందిస్తున్న చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు, సంస్థ నిర్వహకులు రవికుమార్ ఆదర్శ భావాలు ప్రశంసనీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. చేయూత సంస్థ 8 వ వార్షికోత్సవ కార్యక్రమం కాకినాడ అంబేద్కర్ భవన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సుభాష్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలను రూపుమాపాలనే ఉద్దేశంతో ఉద్యోగ, ఉపాధ్యాయలతో కలిసి 8 సంవత్సరాల క్రితం చేయూత ను ప్రారంభించి నేడు అనేక శాఖలుగా విస్తరించి లక్షలాది మందికి సేవలు అందిస్తూ చేయూత అమూల్యమైన సేవలు అందిస్తోంది అన్నారు.దాదాపు 5 వేలకు పైగా సభ్యులతో కొనసాగుతూ 3 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సభ్యులుగా ఉండటం గొప్ప విషయం అన్నారు.

నిత్యాన్నదానంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రతిరోజూ రాత్రిపూట ఆదిత్య విద్యాసంస్థల సహకారంతో రోజుకి 350 మందికి పైగా రోగుల సహాయకులకు దాదాపు 1600 రోజులుగా అన్నం పెట్టడం సంతోషకరమన్నారు. అలాగే వీరు స్వంతంగా పిఠాపురం ప్రభుత్వ హాస్పిటల్ వద్ద 225 రోజులుగా గర్భిణీ స్త్రీలకు కడుపునింపుతూ ఆదర్శప్రాయంగా నిలిచారని ప్రశంసించారు. పలు రక్తదాన శిబిరాలు నిర్వహించి నేటికి 34 వేల యూనిట్లు రక్తాన్ని అందించి ఎంతోమంది క్షతగాత్రులను ఆదుకోవడం గొప్ప విషయం అన్నారు. చేయూత సంస్థకు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా భవన నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ చేయూత ఏర్పాటు చేసే రక్తదాన శిబిరాల ద్వారా సేకరించే రక్తంలో ఎక్కువ భాగం తలసేమియా చిన్నారులకే అందించడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చేయూతకు ప్రభుత్వం ద్వారా స్థలం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్థిక భారంతో చదువుకు దూరం కాబోతున్న అనేక మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంతో వారి చదువుకి చేయూత నిస్తోందని, నేటికి 270 మందికి పైగా విద్యార్థుల చేయూత సంస్థ ఆర్థిక సహాయంతో చదువుకొని డాక్టర్స్ గా, లాయర్లుగా, ఇంజనీర్లు గా అనేక వృత్తులలో స్థిర పడటం పట్ల సంస్థను అభినందించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ వికలాంగులకు ఆర్థిక సహాయం అందించి వాళ్ళు నిలబడేలా షాపులు ఏర్పాటు చేయించడం నేటికి 18 షాపులు, ట్రై సైకిల్స్58, వీల్ చైర్స్42, అందించడం శుభ పరిణామం అన్నారు. అనంతరం మంత్రి సుభాష్ చేతులమీదుగా చేయూత సభ్యులను ఘనంగా సత్కరించారు. మంత్రి సుభాష్ సుమారు రెండున్నర లక్షల రూపాయలు వెచ్చించి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు.తొలుత చేయూత సంస్థ నిర్వాహకుడు రవికుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి రమణ,జిల్లా అధ్యక్షులు గుద్దడ రామ్మోహన్, మాజీ అధ్యక్షులు బూరిగ ఆశీర్వాదం, ఆచంట రామారాయుడు, సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సీఎం దాసు, ట్రాన్స్పోర్ట్ విభాగ అధ్యక్షుడు రాజబాబు, ఎన్జీవో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు అశోక్ బాబు, కటకం శెట్టి బాబి, చేయూత సంస్థ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కనకదాసు జయంతి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంఘసంస్కర్త భక్త కనకదాస్ హరిదాస సాధువు అయిన కనకదాస్ సంగీతకారుడు , కవియే గాక సంఘసంస్కర్త అని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కనకదాసు జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక సంగీత స్వరకర్త అయిన కనకదాస్ కన్నడ భాషలో కీర్తనలు, రచనల ద్వారా సమానత్వం, ప్రేమ, భక్తి సిద్ధాంతాలను ప్రచారం చేశారన్నారు. నల చరిత్ర, హరి భక్తసార, నృసింహస్తవ, రామధ్యాన చరిత్ర ఆయన రచనలన్నారు. కృష్ణుడి పట్ల ఆయనకు అచ0చలమైన భక్తి ఉండేదన్నారు. దేవర నామాలు అని పిలువబడే ఆయన రచనలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిందని వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్ వెంకట్రావు, అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త కనకదాసు జయంతి కార్యక్రమం

**కాకినాడ,మేజర్న్యూస్ :** తత్వవేత్తగా, కవిగా, సంగీతకారుడుగా, సంఘసంస్కర్తగా, కర్ణాటక సంగీత విద్వాంసుడిగా భక్త కనకదాసు విశేషమైన సేవలు అందించారని అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శనివారం సాధు కనకదాసు జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తన క్యాంపు కార్యాలయం ఆయన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులతో కలిసి భక్త కనకదాసు చిత్రపటాన్ని పూలమానాలతో అలంకరించి, అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కనకదాసు కర్ణాటక`లోని హావేరి జిల్లా, బాదా గ్రామంలో ఒక కురుబ గౌడు కుటుంబంలో తిమ్మప్ప నాయకుడిగా జన్మించారన్నారు. సామాజిక సంఘసంస్కర్తగా కనకదాసు తన సాహిత్యం ద్వారా సామాజిక సమానత్వాన్ని ప్రబోధిస్తూ అంటరానితనం వంటి దురాచారాల నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆయన ప్రసిద్ధ హరిదాస సాధువుగా, తత్వవేత్తగా, కవిగా, సంగీతకారుడుగా, సంఘసంస్కర్తగా, కర్ణాటక సంగీత విద్వాంసుడిగా విశేషమైన సేవలు




అందించారని, భక్త కనకదాసు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి పి. రామకృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 11న ఆగిరిపల్లిలో మెగా జాబ్ మేళా

మొదటిపేజి తరువాయి

పాల్గొంటారన్నారు. ఎస్.సి.సి నుండి ఇంటర్, ఐ.టి.ఐ.,డిగ్రీ, బి.ఫార్మసీ,బి.టెక్, తదితర కోర్స్‌లు పూర్తిచేసిన వారు ఈజాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశం పొందవచ్చున్నారు. జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయోడేటా మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో హాజరు కావాలన్నారు.ఇతర వివరాలకు 8374039719, 9491694228 ను (9988853335టోల్ ఫ్రీ) నెంబర్లను సంప్రదించ వచ్చని,నిరుద్యోగ యువతఈజాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పార్థసారథి విజ్ఞప్తి చేశారు.

## పోలవరం జిల్లా లేనట్టేనా?

మొదటిపేజి తరువాయి

సమావేశంలో మాట్లాడుతూ షెడ్యూల్డ్ జిల్లాల చట్టం ప్రకారం ఏలూరు జిల్లాని విభజించి ప్రత్యేక ఆదివాసీ జిల్లా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది ఇలా ఉండగా ఇక స్థానిక ప్రజల,ప్రజాప్రతినిధుల,సంస్థల విజ్ఞాపన మేరకు జిల్లా కలెక్టర్ సెల్వి ఏలూరు పార్లమెంటు పరిధిలో గత ప్రభుత్వం ఏలూరు జిల్లాలో కలిపిన నూజివీడు నియోజకవర్గాన్ని తాజాగా ఎన్టీఆర్ జిల్లాలో,కైకలూరు నియోజకవర్గాన్ని పాత కృష్ణా జిల్లాలో కలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు.ఈ నియోజకవర్గాల మార్పులు చేర్పులు అని వార్యంగా జరిగే అవకాశాలు కనిపిస్తుండగా,పోలవరం జిల్లా అంశం తెరపైకి రాకపోవడం ఏజెన్సీ మండలాల్లో చర్చ నీయాంశంగా మారింది.

## అక్రమ ఇసుకను సీజ్ చేసిన పోలీసులు

మొదటిపేజి తరువాయి

అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో శుక్రవారం రాత్రి11 గంటల సమయంలో పట్టుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్ఐ రాజారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ నడక,సైక్లింగ్,యోగాకు సమయం కేటాయించాలి

మొదటిపేజి తరువాయి

ప్రతి నెలఒకరోజు నడక,సైక్లింగ్,యోగ ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు,డిఆర్ఓ బి.శివన్నారా యణ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి,అసిస్టెంట్ కమిషనర్ ఏ.రాంబాబు,డిఇఓ ఈ నారాయణ, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, భీమవరం డీఎస్పీ,నర్సాపురం డి.ఎస్.పి డా.శ్రీ వేద, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, భీమవరం తహసిల్దార్‌రావి రాంబాబు,పోలీస్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది, కళాశాలల, పాఠశాలల, విద్యార్థులు, తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో పేదలకు వాట్సప్ వైద్యం

**– దవులూరి దొరబాబు**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పేదలకు కొరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించాల్సిన డాక్టర్లు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని పెద్దాపురం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. శుక్రవారం రాత్రి ఉప్పు వారి వీధి కి చెందిన మలిరెడ్డి భూచక్రం గుండె నొప్పి తో ఆస్పత్రికి వస్తే డ్యూటీలో ఉండవలసిన డాక్టర్ లేకపోవడంతో సిబ్బంది ప్రాథమిక చికిత్స చేసి వాట్సాప్ లో రిపోర్ట్స్ పెట్టమని ట్రీట్మెంట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. సొంత గా పెట్టుకున్న ఆస్పత్రిలో పనిచేస్తూ ప్రభుత్వ డ్యూటీని గాలికి వదిలి పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. డ్యూటీ డాక్టర్ పై జిల్లా కలెక్టర్‌కు, వైద్య అధికారులకు ఫిర్యాదు చేశామని అన్నారు. విధుల్లో ఉన్న డాక్టర్ను సస్పెండ్ చేయాలని అన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహనకు అశ్రం క్యాన్సర్ కేర్ విద్యార్థుల కార్యాక్రమాలు





**ఏలూరు,మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్‌లో క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగు తుండటంతోఅవగాహన,నివారణ అత్యవసర ప్రజారోగ్య అవసరాలుగా మారాయి.ప్రజలు,వైద్య సమాజం కలిసి ముందస్తు చర్యలు, ప్రారంభ దశలో నిర్ధారణనుప్రోత్సహించాల్సినఅవసరాన్ని గుర్తుచేస్తుంది .ఈదిశగా అశ్రం క్యాన్సర్ కేర్ ఈనెల క్యాన్సర్ అవగాహన క్విజ్ పోటీని వైద్య ,అనుబంధ ఆరోగ్య విద్యార్థుల కోసం నిర్వహించింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం,అకడమిక్ ప్రతిభను ప్రోత్సహించారు. అవగాహనను మరింత విస్తరించేందుకు, ఈ నెల 6న ఉదయం 8 నుండి 9 గంటల మధ్య కొత్త బస్ స్టాండ్‌లో ఫ్లాష్ మాబ్ కూడా నిర్వహించారు. విద్యార్థులు, ఆంకాలజీ బృందం చురుకైన పాత్రతో పాల్గొన్న ఈ కార్యక్రమం ప్రజల దృష్టిని ఆకర్షించింది. అవగాహనే నివారణకు మొదటి అడుగు. క్యాన్సర్ను ప్రారంభ దశలోగుర్తించడం ప్రాణాలను కాపాడగలదు. లక్షణాలు, స్క్రీనింగ్ పరీక్షల గురించి ప్రజలు తెలుసుకోవడం మన అందరి బాధ్యత అని సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ శైలజా సూర్యదేవర పేర్కొన్నారు. డా.ఉమారాణి మాట్లాడుతూబహుళరంగ నిపుణుల సమన్వయ బృందం వంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయన్నారు. ఆసుపత్రి విజన్‌పై మాట్లాడిన డాక్టర్ కె.హనుమంతరావు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,అశ్రం హాస్పిటల్స్ ఎల్లప్పుడూ ఆరోగ్య సేవలు, వైద్య విద్యలో ముందంజలో ఉండేందుకు కృషి చేస్తోంది. త్వరలో ప్రారంభమవనున్న అశ్రం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ఆంకాలజీతో పాటు వివిధ సవాళ్ల వైద్య చికిత్సలకు ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. హైదరాబాద్, చెన్నై,బెంగళూరు వంటి నగరాల్లో అందుతున్న నాణ్యతా ప్రమాణాలను ఇప్పుడు ఏలూరులో అందించబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అంకాలజిస్ట్ డా.సింధు,డా.సారధి, సర్జికల్ అంకాలజిస్ట్ డా.శైలజ,డా.చంద్ర శేఖర్, రేడియోషన్ అంకాలజిస్ట్ డా.కణ్మణి,డా.మౌనిక, డా.ధాత్రి అశ్రం మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డా.చేబ్రోలు శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ డా.ఎస్. వేణుగోపాల్ రాజు, మెడికల్ సూపరింటెండెంట్ డా.శాంతయ్య, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.హరీష్ గౌతమ్ గ్రూప్ సి.ఒ.ఒ రాజరాజన్,ఇతర వైద్యులు సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్** : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మించిన 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని వైసిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చింతపల్లి గురు ప్రసాద్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని పొలమూరు గ్రామం లో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ నిర్ణయం ను వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం జరిపారు.మాజీ మంత్రి, నియోజకవర్గం ఇంచార్జి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశాలను అనుసరించి 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ ఆచంట నియోజకవర్గ పరిధిలో ఉన్న పొలమూరు గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని అన్నారు.

కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన బాగా వచ్చిందని, ప్రతి వక్కరూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం వైయస్సార్సీపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కలిదిండి దినేష్ రాజు,వడ్లమూడి ప్రదీప్,కుసుమే సురేష్, పెచ్చెట్టి నరసింహామూర్తి, కోలుకులూరి సతీష్ వర్మ,రావి రత్న కుమార్, చిక్కాల శివయ్య,కేతా లక్ష్మణరావు,బొట్టా భాస్కరావు,కోళ్ల శరత్, కడలి శ్రీను, ముత్యాల వెంకటేశ్వరరావు, కునపురెడ్డి విఙ్ఞేశ్వరరావు,ఉల్లూరి రవి, నార్గాని దుర్గాప్రసాద్, గుమ్మడి గంగరాజు, చిలకపాటి రామారావు,దిద్ది నరేష్,పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, పెనుమంట్ర పద్మారావు, తాడి పండు, విప్పర్తి ఆగస్టీన్ బాబు, కండవల్లి నరసయ్య,వడ్లమూడి రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి జన్మదిన వేడుకలు



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్** :ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి జన్మదిన వేడుకలను కొయ్యలగూడెం స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గంజి మాల దేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని తిమ్మన్న కుంట గ్రామానికి చెందిన చోలం లక్కీ చరణ్ ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో విషయాన్ని తెలుసుకున్న ఆమె చరణ్‌కు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన జన్మదిన వేడుక రోజున ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయాన్ని, చేయూత నివ్వడం ఎంతగానో సంతోషాన్నిస్తుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు తమ శక్తి కొలది ఇబ్బందులలో ఉన్నవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

ఆమెకు మాజీ మంత్రులు శాసనసభ్యులు వైయస్సార్సీపి శ్రేణులు,పలువురు చారవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మలపల్లి గంగరాజు, పట్టణ అధ్యక్షులు నూకల రాము,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, బయన్నగూడెంగ్రామ సర్పంచ్ లింగంశెట్టి అనంతలక్ష్మి శ్రీనివాస్,డిప్ప కాయలపాడు గ్రామ సర్పంచ్ సున్నం శాంతి కుమారి, పూ లపల్లి రవికుమార్, తోర్లపాటి శ్రీనివాస్ నాగేశ్వరరావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె బాజీ, మండల పరిషత్ విఫ్ గంట శ్రీనివాసరావు, ఎంపీటీసీ తేలి శ్రీనివాస్ ,మారిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన విధంగా చిన్నారుల విద్యాబోధన ఉండాలి

**– ఐసీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు వెల్లడి**



**పెదవేగి,మేజర్ న్యూస్:** అంగన్వాడీ చిన్నారులకు పూర్వ ప్రాదమిక విద్య విషయమై అందిస్తున్న నిత్య ప్రణాళిక ఆధారంగా చిన్నారుల విద్యా బోధన ఉండాలని ఐసీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలిపారు. పెదవేగిలోని 123 అంగన్వాడీ కేం ద్రాన్ని శ్రీనివాసరావు పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, పూర్వప్రాదమిక విద్యా విషయాలను ఆయన పరిశీలించారు. అలాగే తల్లులకు అందుతున్న సేవలను లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. పిల్లాలతో కలిసి ఆటపాటల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ చిన్నారుల పూర్వప్రాధమిక విద్యకు సంబంధించి మహిళా శిశు సంక్షేమశాఖ ఏరోజుకారోజు నిర్వహించే ప్రణాళికను పంపిస్తుందని, దానికనుగుణంగా చిన్నారులకు విద్యాబోదన చేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు.అలాగే బోధనోపకరణాలతో కూడిన విద్యతో చిన్నారులు మరింత వేగంగా అవగాహన పెంచుకుంటారని, ఆ దిశగా విద్యా బోధన అందించడానికి ప్రతి కార్యకర్త శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎం.కృష్ణవేణి. తల్లులు పాల్గొన్నారు.

# శ్రీ పుంతల ముసలమ్మ అమ్మవారి అఖండ అన్నసమారాధన



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని 7వ వార్డులో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మెన్‌కొవ్వలియతిరాజ రామ్మోహన్ నాయుడు ఇంటి దగ్గర వేంచేసి యున్న శ్రీ శ్రీ పుంతల ముసలమ్మ అమ్మవారి అఖండ అన్నసమారాధన శుక్రవారం నిర్వహించారు. కొవ్వలి ఫౌండేషన్ ప్రెసిడెంట్,వైస్ ప్రెసిడెంట్. సెక్రటరీ ,ట్రెజరర్ నిమ్మకాయల గోపాలరావు నీలిమ దంపతులు,కొండా శ్రీధర్ జయలక్ష్మీ దంపతులు ప్రారంభించారు.ముందుగా అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో జనసేన నరసాపురం పట్టణ ప్రెసిడెంట్ కోటిపల్లి వెంకటేశ్వరరావు,సంకు భాస్కర్ నాయుడు,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోటిపల్లి రాంబాబు, గుగ్గిలపు బుజ్జి, చినిమిల్లి త్రిమూర్తులు, గంటా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సుమారు 5 వేల మంది ఈ అన్న సమారాధనలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## లక్ష్మీపురంలో శ్రీ దుర్గా మారెమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు



**పెదవేగి,మేజర్ న్యూస్:** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, పిలిస్తే పలికే తల్లి శ్రీదుర్గా మారెమ్మ తేల్లి అని ఆలయ అర్చకుడు కొప్పిశెట్టి భవానీ అన్నారు. పెదవేగి మండలం లక్ష్మీపురంలోని శ్రీదుర్గామారెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేకపూజా కార్యక్రమాలు, యజ్ఞ క్రతువులు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానం తరంవార్షికోత్స వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. విఘ్నేశ్వరపూజతో వేడుకలు ప్రారం భమయ్యాయని, 108 కలశాలతో, అభిషేకాలు, హెూ మాలు, ప్రత్యేకపూజలు నిర్వహించామని ఆయన వివరించారు. చివరిగా అన్నసమారాధన జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సత్యవతి, రత్నం,దనలక్ష్మి,శేషారత్నం, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## PASSPORT MISSING

I, **RAYALA NAGA SIROMANI** W/o. **Rayala Rajara**o H.No.: 5-75, SC Colony, Jalapavarigudem Village, Kamavarapukota Mandal, West Godavari District, AP, India. I have lost my Original Passport **No. M3560743** in Jangareddygudem Busstand on 04-11-2025. Anybody found please inform.

**95056 36262**

# పేదల గృహ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి





### – ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**పెదవేగి,మేజర్ న్యూస్** : సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ గా అమలు చేసినట్టే, పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తూ వారికి ఉచితంగా ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు గృహ నిర్మాణానికి సైతం కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందిస్తూ త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు,అధికారులు ప్రజలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలను, పుష్పగుచ్ఛాలను అందించారు. గత వైసీపీ ప్రభుత్వంలో లాగా నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో కాలనీల నిర్మాణం పేరుతో కోట్లాది రూపాయలు అక్రమాలకు పాల్పడి దోచుకున్న నాయకుల తీరు లాగా కాకుండా పేదలకు మెరుగైన జీవనస్థితిగతులను అందించేలా వారి సొంత ఇంటి కలలను సాకారం చేయడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఏలూరు రూరల్ మండలం అధ్యక్షులు నంబూరి నాగరాజు ఆధ్వర్యంలో జాలిపూడి గ్రామానికి నూతనంగా ఎంపికైన గ్రామ పెద్దలు బృందం ఎమ్మెల్యే చింతమనేనిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సత్వరమే వాటిని పరిష్కరించేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

# భక్త కనకదాసు జీవితం అందరికీ ఆదర్శం : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్ న్యూస్** : భక్త కనకదాసు జీవితం మనందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లో శనివారం భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త కనకదాసు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భక్తకనక దాసు విశిష్టమైనకవిగా,తత్త్వవేత్తగా, గొప్ప సామజిక సంస్కర్తగాపేరుగాంచారని, ఆయన రచనలు, కీర్తనలు ప్రజలకు భక్తిని మానవత్వాన్ని బోధించాయాన్నారు భక్త కనక దాసు బోధనలు మానవతా విలువలకుప్రతీకగానిలిచాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఆర్.వి నాగరాణి, బీసీ కార్పొరేషన్ ఈడీ పుష్పలత,డి.అశోక్కుమార్, గోపాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రక్షణ కోసం ఉద్యమం







### – ట్రంప్ సుంకాలతో భారత దేశ వ్యవసాయం కుదేలు
### – ఎపి రైతు సంఘం జిల్లా 23వ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్** : వ్యవసాయ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా రైతు రక్షణ కోసం ఉద్యమాలు సాగించాలని, రైతుల పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

శనివారం జంగారెడ్డిగూడెంలోని రోటరీ క్లబ్ హాలులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా 23వ మహాసభను నిర్వహించారు. మహాసభకు అధ్యక్ష వర్గంగా సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు,మహిళ రైతు నాయకురాలు గంగుల రమణ వ్యవహరించారు. మహాసభ ప్రారంభ సూచకంగా రైతు సంఘం జెండాను ఆ సంఘం సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు ఆవిష్కరించారు.రైతు ఉద్యమ అమరవీరులకు మహాసభ జోహార్లు అర్పించింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం 3 వ్యవసాయ నల్ల చట్టాల స్థానంలో కొత్త చట్టాలు తీసుకువస్తూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించాలని కుట్ర చేస్తోందని విమర్శించారు.రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కార్యకలాపాలు నివేదికను మహాసభలో ప్రవేశపెట్టారు. జిల్లాలో గడిచిన మూడు సంవత్సరాల కాలంలో ధాన్యం, కోకో, కొబ్బరి, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు, అపరాలు, ఆక్వా, పాడి తదితర పంటల రైతాంగ సమస్యలపై అనేక ఉద్యమాలు సాధించామని గుర్తు చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే, చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతుల కోసం పోరాటాలు చేసామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.సూర్యారావు ప్రసంగించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకరణ్ సౌహార్ధ సందేశం ఇచ్చారు.

ఈ మహాసభలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరిబత్తుల సీతారామయ్య,కోర్స జలపాలు జిల్లా సహాయ కార్యదర్శి కోన శ్రీనివాస రావు, జిల్లా నాయకులు గంటా పాపారావు, బిక్కిన వీరసత్యం, దాసరి జానకిరామి రెడ్డి, అనపర్తి వెంకటేశ్వరరావు,మాండ్రు సూర్యచంద్రం, బోడిక రామచంద్రరావు, వ్యవసాయ కార్మికసంఘ మండల కార్యదర్శి ఎ.ప్రభాకర రావు,డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్కే మాబు, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు వి.గోపి తదితరులు పాల్గొన్నారు.

## 'దేశం' కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**నరసాపురం,మేజర్ న్యూస్** : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామ రాజు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నుండి వచ్చిన అనేక వినతులను స్వీకరించారు. వాటి పరిష్కారం కోసం సంబంధించిన అధికారులతో మాట్లాడి పరిష్కరించ వలసిందిగా రామరాజు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సహకార సంఘం అధ్యక్షులు అధికారి అనంతరామారావు,కొవ్వలి యతి రాజా రామ మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి శంకు భాస్కర్ నాయుడు,వాతాడి ఉమామహేశ్వరరావు, సిరిగినీడి రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## 10 నుండి వట్లూరు - ఏలూరు మధ్యలో రైల్వేగేటు మూసివేత

**ఏలూరు,మేజర్ న్యూస్** : వట్లూరు ,ఏలూరు రైల్వే స్టేషన్ మధ్య లెవెల్ క్రాసింగ్ నెంబరు 347(486/26-28) కి.మీ. వద్ద అత్యవసర మరమ్మత్తుల పనులు చేపడుతున్న కారణంగా ఈనెల 10వ తేదీ ఉదయం 7 గంటల నుండి 19వ తేదీ సాయంత్రం 5 గంటల ఏలూరు-వట్లూరు స్టేషన్ల మధ్యలో గల ఏలూరులోని వన్, టు టౌన్ వరకు ఉన్న రైల్వే గేట్లను మూసివేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీరు ఒక ప్రకటనలో తెలిపారు. వెళ్లే రహదారిలో ప్రయాణించే వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించాల్సిందిగా ఆయన కోరారు.

## జనసేనపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం

### : విప్ నాయకర్



**నరసాపురం,మేజర్న్యూస్**:స్థానికజనసేన పార్టీ కార్యాలయంలో మొగల్తూరు మండలంకాళీపట్నం వెస్ట్ గ్రామ సర్పంచ్ కవురు సావిత్రి ఆదినారాయణ, వైస్ సర్పంచ్ మెరుగుమువ్వల వెంకట లక్ష్మీ పెద్దిరాజు, సభ్యులు ఆండ్రాజు నాగరాజు, జక్కంశెట్టి ఏడుకొండలు, కవురు లక్ష్మీ, జక్కంశెట్టి విష్ణుమూర్తి, కోడి సత్యనారాయణ వారి అనుచరులతో సహా 150మంది జనసేన పార్టీలో చేరారు. శనివారం జనసేన పార్టీ సిద్ధాంతా లు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు, అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడినాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ కొత్తగా చేరిన నాయకులకు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ, జనసేన పార్టీపై ప్రజల విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు.

నరసాపురం నియోజకవర్గంలో జనసేన బలం మరింత విస్తరిస్తోంది,ఇది ప్రజల మార్పు పట్ల నమ్మకానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల ప్రెసిడెంట్ కొల్లాటి గోపికృష్ణ, మొగల్తూరు వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు నిప్పులేటి తారక రామారావు,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంత రావు, వలవల నాని, మాజీ ఎంపీపీ వాతాడి కనకరాజు, బాలందాసు జనసేన జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవార్లను మేడల్లో ప్రవేశపెట్టే కార్యక్రమం





**ఏలూరు,మేజర్ న్యూస్** : హేలాపురి ప్రజలు మనోభావాలకు అనుగుణంగా హిందూ ప్రాచీన సాంప్రదాయాలను అనుసరించి 150 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం అమ్మవార్లను మేడల్లో ప్రవేశపెట్టడం జరిగిందని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. అమ్మవార్లను మేడల్లో ప్రవేశపెట్టే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య సతీమణి మీనా, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా ప్రతి7సంవత్సరాలకు ఒకసారి జరుపబడుతున్న. పడమర వీధి గంగానమ్మ జాతర మహోత్సవ కార్యక్రమాలు.గత నెల 26వ తారీకున పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తుల సమక్షంలో గంగానమ్మ తల్లి నామ స్మరణల మధ్య ముడుపు కట్టడం,పందిరి రాట వేయడంతో నగరంలో అమ్మవార్ల జాతర పండుగ వాతావరణంలో ప్రారంభమైందని మేయర్ అన్నారు.5వ తేదీన అమ్మవార్లు స్నానం ఆచరించి భూమి మీద పాదం మోపి. 4 పగళ్ళు 3 రాత్రులు నగర సంచారం చేశారన్నారు కుండి సెంటర్ నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు మేళ తాళాలు డప్పు వాయిద్యాలు, కోలాటకాలతో అంగరంగ వైభవంగా అమ్మవారు ఊరేగింపుగా బయలుదేరి 5 దుకాణాల సెంటర్‌కు చేరుకొని అక్కడ ఉన్న మెడల్లో అమ్మవార్లను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అమ్మవార్లు మేడల్లో ప్రవేశించే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని మేయర్ సంతోషంగా చెప్పారు. నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ ఏలూరు నగరంలో జరుగుతున్న జాతర మహోత్సవాలు అన్నింటికి శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు.

శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,మేయర్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాల మేరకు అమ్మవార్ల కొలువులు ఉన్న అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యం,మంచినీటి సౌకర్యం, అంతరాయం లేకుండా విద్యుత్ దీపాలు వెలుగుతుండడం మొదలగు సౌకర్యాలు భక్తులకు కల్పిస్తున్నామని ఎస్ఎంఆర్ తెలిపారు. మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం అధ్యక్షులుగా 5 సార్లు పడమరవీధి జాతరలు ఎంతో ఘనంగా జరిగాయన్నారు.

చోడే వెంకటరత్నం కుమారుడు చోడే బాలసుబ్రమణ్యం (బాలు) జాతర కమిటీ అధ్యక్షులు పడమర వీధి జాతర ఎంతో గొప్పగా,ఘనంగా జరగాలని ఆశిస్తున్నా మని ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు

## కే- శాట్ శాటిలైట్ సర్వీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎంపీ పుట్టా మహేష్ బృందం



**ట్రోంసో / నార్వే / ఏలూరు,మేజర్ న్యూస్** : నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఇతర ఎంపీల బృందం శుక్రవారం పలు నవూవేశాలు,వలు సంస్థల సందర్శనలో బిజీగా గడిపింది. ఉదయం ట్రోంసో నగరంలో స్థానిక వ్యాపారవేత్తలు,పలు పరిశ్రమల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఎంపీలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో భారత్ – నార్వే దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పెంపునకు సంబంధించి చర్చల్లో పాల్గొన్నారు. భారత్ సందర్శించవలసిందిగా నార్వే పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. అనంతరం ప్రెస్టవానెట్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఇక్కడ అమలు చేస్తున్న విద్యా విధానం గురించి అకాడమీ డైరెక్టర్, ప్రిన్సిపాల్ భారత ఎంపీలకు వివరించారు. శుక్రవారం మధ్యాహ్నం ఎంపీల బృందం వాతావరణ, నిఘా సమాచారాన్ని అందించే ప్రఖ్యాత కే- శాట్ శాటిలైట్ సర్వీస్ స్టేషన్ ను సందర్శించారు. రాడార్ ,ఆప్టికల్ వనరుల నుండి డేటాను ఉపయోగించి సముద్ర పర్యవేక్షణ,నిఘా సేవలందించడంలో ప్రపంచంలోనే అగ్రగామి సంస్థ అయిన కెఎస్ఎటి సందర్శించడం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా చెప్పారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి : విప్ నాయకర్,రామరాజు



**నరసాపురం, మేజర్ న్యూస్** : నూతన పాలకవర్గ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు లు అన్నారు. శనివారం స్థానిక మదన గోపాల స్వామి దేవస్థానం ఛైర్మన్ గా వలవల సావిత్రి ప్రమాణ స్వీకారం చేసారు. ఆమెతో పాటు ఎం.దుర్గానాగసాయి అనూష, కె.శ్రీనివాసు, కె.ఉమాసుందరి, ఎస్.లెనిన్బాబు,టి.సురేష్కుమార్, పి.సత్యనారాయణ, ఎస్.నాగమణి, పి.రాజు, పివిఎల్ఎన్. ఆచార్యులు బోర్డు సభ్యులును ఆలయ ఈవో డి.శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దరాజు,ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, జిల్లా మత్స్యకర సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు,మహిళ కమిషన్ మాజీ సభ్యురాలు డా.శిరిగినీడి రాజ్యలక్ష్మి,వలవల నాని,వాతాడి కనకరాజు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదితరులు పాల్గొని అభినందించారు.

# సిస్టర్ థెరిసా ఇక లేరు



**దెందులూరు,మేజర్ న్యూస్** : ఎఫ్‌సిసి సిస్టర్ థెరిసా పులికల్ (88) శనివారం జానంపేట సిస్టర్స్ హౌస్‌లో మృతి చెందారు. సిస్టర్ థెరిసా కేరళ రాష్ట్ర నివాసి.ఆమె అంత్య క్రియలు జానం పేటలో ఆదివారం సాయంత్రం 3 గంట లకు జరుగుతాయని ఎఫ్‌సిసి ప్రెవెన్షియల్ సుపీరియర్ మరియు తేరేజ్ సుపీరియర్ టేన మరియ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బిఎస్ఆర్



**కైకలూరు,మేజర్ న్యూస్** : కైకలూరు మండలం ఆచవరం గ్రామంలో గొర్ల రామస్వామి నివాసముంటున్న ఇల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది.ఆ కుటుంబానికి సాయం అందిస్తూ భరోసాగా నిలబడిన వ్యక్తి జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తెలుగుదేశం పార్టీ నాయకులు బూరుబోయిన శ్రీనివాసరావు (బిఎస్ఆర్) ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి కరెంటు లైన్ మెన్ తో మాట్లాడి ఇంటికి కావలసిన ఎలక్ట్రికల్ మెటీరియల్స్ మొత్తం అయ్యే ఖర్చు నేను ఇస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదపాటి చింతయ్య,బూరుబోయిన పాండురంగా రావు,గొర్ల పోతురాజు, బోడావుల వడ్డికాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన గోకుల తిరుమల పారిజాత గిరి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కార్తీక మాసం మూడోవ శనివారం ఉదయం వేకు జామున సుప్రభాత సేవ తోమాల సేవ ఆరాధన తీర్థ ప్రసాద గోష్టి అనంతరం భక్తులకి విశేషమైనఅలంకరణ లో శ్రీస్వామి వారు అధిక సంఖ్యలో దర్శనమిచ్చారు. జిల్లా నలుమూలల నుండి నరసాపురం,ఏలూరు పాలకొల్లు రాజమండ్రి,రావులపాలెం, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ స్వామివారి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో కాలినడకన కంకణ దారణ చేసుకుని ఏడుకొండలు గిరి ప్రదక్షిణ చేసి ప్రత్యేక దర్శనం ప్రత్యేక అష్టోత్తర పూజలు జరిపించుకుని మొక్కుబడుళ్ళు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రత్యేక దర్శనం, ప్రసాదం,ఏర్పాట్లు చేసినారు అన్నదాతలుగా ఇండిపి కాయల శ్రీనివాసు,కొండ్రెడ్డి రాము,ఓరుగంటి నాగేంద్ర హిమ బిందు, ధర్మారరావు అన్నదాతలుగా వ్యవరించారు. వీరికి శ్రీ స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలు వేద పండితులు ఆశీస్సులతో ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ రాఘవాచార్యులు సన్మానం చేశారు ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్డి రంగ ప్రసాద్ దండు ధనరాజు మహంకాళి రామ్మోహన్ రావు పాల్గొన్నారు, ఈరోజు ఆలయం ఆదాయం పూజ టికెట్, ప్రసాదాలు, విరాళం ములు ద్వారా సుమారుగా 2,49వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో కలగర శ్రీనివాసు తెలిపారు.

## ఏఎస్‌పి సుస్మిత రామనాధన్ కు పలువురు శుభాకాంక్షలు



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్** : జంగారెడ్డిగూడెం ఏఎస్‌పిగా భాధ్యతలు స్వీకరించిన సుస్మిత రామ నాధన్‌ని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వందనపు వేంకటేశ్వరరావు,వివిధ వ్యాపార సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,సభ్యులు ఉప్పల గంగాధరరావు, గుళ్ళపూడి రాజా,కర్పూరం జనార్దన రావు,బచ్చు రామమోహన రావు,నేరెళ్ళ సుబ్రహ్మణ్యం,మాతు శ్రీమన్నారాయణ,చిక్కాల నరేష్, కొంకిమళ్ళ హేమంత్,మాడా రామకృష్ణ,కోట వెంకట్,తదితరులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి సంతకాలు సేకరణ



కైకలూరు,మేజర్ న్యూస్ : స్థానిక, వైసిపి పార్టీ శ్రేణులతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. కైకలూరు మండలం రాచపట్నం గ్రామ సర్పంచ్ అల్లూరి మంగారావు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా వైసీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సిఎ బీవీ రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అప్పటి సిఎం జగన్ పేద ప్రజల కోసం 17 నూతన మెడికల్ కాలేజీలకు అనుమతులు సంపాదించి 5 కాలేజీలు,ఆసుపత్రులు ప్రారంభించి మిగిలినవి కూడా చాలా వరకు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేసి పేద ప్రజలకు అన్యాయం చేస్తుందని ప్రైవేట్ వ్యక్తులకు దోచి పెడుతుంది అని అన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ జగన్ పిలుపు మేరకు కోటి సంతకాలు సేకరించి గవర్నర్‌కి అందచేసి ప్రైవేటీకరణ నిలుపుదల చేసి ప్రభుత్వం కిందే నడపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడ మురళ,చేబోయిన బాలాజీ,గోరింకల మణికంఠ, చేబోయిన నేతాజీ ,యలవర్తి నాగరాజు,ఈడ లక్ష్మణ కుమార్,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగజీవన్ రామ్ యూత్‌కు షామియానా అందజేసిన పాస్టర్ అబ్రహం



కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ : బాబు జగజీవన్ రామ్ యూత్ సంఘానికి టిప్ టాప్ షామియానాను బహుమతిగా అంద జేసిన పాస్టర్ అబ్రహం. ఈ సందర్భంగా పాస్టర్ అబ్రహం మాట్లాడుతూ తమ కుమార్తె ఆశ జన్మదిన సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీ వారు ఏర్పాటు చేసినటువంటి బాబు జగజీవన్ రావ్ యూత్ సంఘానికి తమ వంతు సహాయ సహకారాలను ఎల్లవేళలా అందజేస్తామని అన్నారు. యూత్ అధ్యక్షులు బొబ్బర చిట్టిబాబు వార్డు మెంబర్ పోలపల్లి రవికుమార్ మాట్లాడుతూ దాతలు సహ కారం మరువలేనిదని యూత్ సంఘం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాత కాకుల శ్రీను,ముప్పిడి రమేష్,కడిమి నవీన్, బొబ్బర మంగరాజు, భరత్ ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : జంగారెడ్డిగూడెం మండలం, గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవ స్థానంలో కార్తీక మాస శనివారం ఆలయ ముఖ మండపం నందు పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు,వేద పండితులు, ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం నందు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కొత్తపేట శ్రీ శారధా కళాక్షేత్రం కళాశాల చిన్నారులచే కూచిపూడి నృత్యం నిర్వహిం చారు. సాయ ంత్రం 4 గంటల వరకు ఆలయమునకు వివిధ సేవల రూపేణా రూ. 4,12,520లు సమకూరింది. స్వామి వారి నిత్యాన్నదాన సత్రం నందు సుమారు 6,100 మంది భక్తులకు అన్నదానం జరిగింది. స్వామి వారి దర్శనంనకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్,కార్య నిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తెలిపారు.

## వందేమాతర గీతం150 ఏళ్ల ప్రస్థానంపై వై ఎమ్ హెచ్ ఏ ప్రత్యేక కార్యక్రమం



ఏలూరు, మేజర్ న్యూస్: హిందూ యువజన సంఘం (వైఎంహెచ్ఏ) ఆధ్వర్యంలో వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏలూరు వై ఎమ్ హెచ్ ఏ హాల్లో ఉద్యమ స్ఫూర్తి వందేమాతర గీతం 150 ఏళ్ల ప్రస్థానం ప్రత్యేక కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం నిర్వహించారు.

వైఎంహెచ్ఏ కార్యనిర్వాహక కమిటీ అధ్య క్షులు యిరదల ముద్దుకృష్ణ, ప్రధాన కార్యదర్శి మజ్జి సూర్య కాంతారావు, ఉపాధ్యక్షులు ఎల్. వెంకటేశ్వరరావు (ఎల్ విఆర్) సహాయ కార్యదర్శులు కె.బి.రావు,బొప్పన వెంకట రాజా మేనేజ్మెంట్ కమిటీ సహాయ కార్యదర్శి సిహెచ్ సాయి తేజ కోశాధికారి కానాల బాల వెంకట రమేష్, సభ్యులు హేమంత్ కుమార్, కానాల మురళీకృష్ణ, పిలగల కొండల రావు, ఎం సూర్యనారాయణ యాదవ్, మారం హనుమంత రావు,తదితరులు పాల్గొని వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

జై భారత్. భారత్ మాతాకు జై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 14 తేదీన బాలల దినోత్సవ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులకు వందేమాతరం గీతం 150 ఏళ్ల వైభవం సందర్భంగా వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తు న్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# 29న మాలల ఆత్మీయ సమావేశం



నరసాపురం,మేజర్ న్యూస్: మండలంలోని సీతారాంపురంలో గల జె బీర కాంపస్‌లో ఈనెల 29న మాలల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు మాలల న్యాయ పోరాట సమితి తెలిపింది. శుక్రవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని స్థానిక అంబేద్కర్ భవనంలో విడుదల చేశారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎంపీపీ మైలాబత్తుల సోనీ మాట్లా డుతూ మాలలందరూ ఐక్యంగా ఉండాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేయా లన్నారు. గ్రూపులుగా ఉండటం వల్ల నష్టం జరుగు తుందని,ఇప్పటికే వర్గీకరణ వల్ల మాలలు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. సంఘీయులంతా ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని ఎంపీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో సోడదాసి శ్రీధర్,దొండపాటి స్వాములు, ఇంజెటి జాన్ కెనడీ, మైల బత్తుల శ్రీను, కొల్లాబతుల రవి,వర్దనపు యేసు రత్నం,పడవల సత్య నారాయణ, వర్ధనపు సుధాకర్, కాకిలేటి ఆనంద్ కుమార్,దీపాటి జానకీ రాజు,జిల్లెల దిలీప్, చిలకపాటి జోసెఫ్, దున్న జయ రాజు,దొండ పాటి రవీంద్ర, గంటా జోసెఫ్ కిషోర్, నక్క విజయ్, దోళ్ళ జయ్ ప్రకాష్, సురేష్ బత్తుల శ్రీను,మోకా శేఖర్,వెంకట్, దొండపాటి వెంకట్,నల్లి ప్రసాద్,డి హల్లి,గోరింకల దీనమస్సు, గూటం జయ బాబు,బుంగ బెనర్జీ,పిట్టా డేవిడ్ సన్, ప్రసాద్,దోళ్ళ రత్నరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపాలెంలో కొండాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండ మండలం రామన్నపాలెం గ్రామంలోని పెదపాలెం కొండాలమ్మ పుంతలో శ్రీ కొండాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం నిర్మించి శనివారం కార్తీకమాసం బహు ళశుద్ధ చవితి శుభ ఘడియలలో కొండాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం బ్రహ్మశ్రీ మొక్కరాల సీతారామ ప్రసాద్ కుమారుడు మొక్కరాల మణికంఠ శర్మ ఆధ్వర్యంలో గణపతి హోమం,చండీ హోమం ,సకల దేవతల హోమం అనంతరం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిపించారు. విచ్చేసిన భక్తులకు అఖండ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో పరిసర గ్రామాల ప్రజలు కొండాలమ్మ అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కొండాలమ్మ ఆలయ కమిటీ సభ్యుడు గంట్రోతు శ్రీనివాస్ పర్యవేక్షణలో కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## 25 మంది మహిళలకు రాజ్ ట్రస్ట్‌చే కుట్టు మిషన్లు పంపిణీ



భీమవరం,మేజర్ న్యూస్ : మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలన్న రాజ్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశ్యంతో ఉచితంగా కుట్టు మిషన్లు అందించడం గొప్ప విశేషమని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్, దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్ అన్నారు. భీమవరం గునుపూడిలో రాజ్ ట్రస్ట్ ఛైర్మన్ గంటా రాజ్ కుమార్ సహకారంతో 25 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందించారు. వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు 2900 మిషన్లు అందించారని, డిసెంబర్ లోపు 3 వేల కుట్టు మిషన్లు అందిస్తామని అన్నారు. రాజ్ ట్రస్ట్ ఛైర్మన్ గంటా రాజ్ కుమార్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ఉచితంగా కుట్టు మిషన్ల ను అర్హత ఆధారంగా అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో దిగుమర్తి ఆనంద్,రాజ్ ట్రస్ట్ ట్రైనర్ ఇందు, ఎస్ మహేష్, గంటా పాల్ రోనాల్డ్ ,తదితరులు పాల్గొన్నారు.


## స్వాముల భిక్ష పూర్వజన్మ సుకృతం



కామవరపుకోట, మేజర్ న్యూస్: మాల ధారణ వేసుకున్న స్వాము లకు భిక్షలు ఏర్పాటు చేయడం ఆదర్శనీయం అని మండల టీడీపీ సీని యర్ నాయకులు కిలారు సత్యనారాయణ అన్నారు. శనివారం కిలారు సత్యనారాయణ మనవరాలు చైత్ర పుట్టినరోజు సందర్భ ంగా భిక్షలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిలారు మాట్లా డుతూ స్థానిక వీరభద్ర స్వామి ఆలయంలో వీరభద్ర స్వామి అన్న దాన కమిటీ ఆధ్వర్య లో గత తొమ్మిది సంవత్సరాలుగా మాలా ధారణ చేసిన స్వాము లకు భిక్షలు ఏర్పాటు చేయటం పూర్వజన్మ సుకృతతమన్నారు. మాలధారణ చేసిన వారికి భిక్షలు ఏర్పాటు చేయటం గొప్ప విషయం అని కొనియాడారు. దీక్ష చేపట్టిన వారి ప్రతి ఒక్కరి యాత్ర సఫలీకృతం కావాలని కిలారు కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఘంటా మాధవరావు, తాడిచర్ల సర్పంచ్ పసుమర్తి పార్థసారథి, జుజ్జూరి బాబ్జి, మద్దిపోటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ బొప్పన వీరశేఖరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానంలో లక్ష దీపోత్సవం





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి దివ్య సన్నిధిలో శుక్రవారం లక్ష దీపోత్సవం ఆద్యంతం అద్భుతంగా జరిగింది.ఆలయ శాశ్వత చైర్మన్ రాజాన సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రొంగల నాగేశ్వరరావు బృందం విశేష సేవలు అందించారు.శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం ప్రతినిధి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఈమని శశి కుమార్ శర్మ ఈ సందర్భంగా కార్తీక మాస విశిష్టతను దీపం ప్రాముఖ్యతను వివరించారు అదేవిధంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కైలాసప్రస్తార జ్యోతిర్లింగార్చన కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో ముందుగా అమ్మవారికి విశేష అర్చనలు చేసి అనంతరం సర్వదేవతల అవాహన చేసి జ్యోతిర్లింగార్చన చేశారు.ఈ సందర్భంగా అమ్మవారికి 11 విశేష హారతులు ఇచ్చారు.అమ్మవారి రూపాన్ని శివ ఆవృత వలయాన్ని ఓంకారం స్వస్తిక్ వంటి రకరకాల రూపాలలో ప్రమిదలను అలంకరించి దీపాలు వెలిగించడంతో ఆలయం మొత్తం దీప కాంతులతో సర్వాంగ సుందరంగా దర్శనమిచ్చింది. ఆలయ ప్రధాన అర్చకులు కాళ్ళకూరి శంకర్ మహేష్ శర్మ ప్రముఖ పండితులు పవన్ శర్మలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.డాక్టర్ రాజాన మాట్లాడుతూ, అమ్మ వారి ఆలయ ప్రతిష్ఠ నుండి ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా ఆనవాయితీగా చేస్తున్నవిధంగా, ఈ కార్తీక మాసంలో కూడా విశేష పూజలు చేసి ఆకాశ దీప పూజ మరియు లక్ష దీపోత్సవం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా అంగ రంగ వైభవంగా నిర్వహించామని అన్నారు.ఈ కార్తీక మాసోత్సవాలకు సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు,శ్రీ నూకాంబిక సేవా బృందం సభ్యులకు, మహిళా కమిటీ సభ్యులకు,సేవా బృందాల సభ్యులకు,దాతలకు, గ్రామ భక్త మహా జనులకు ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిటికెన రాంబాబు,పోలుపర్తి రాము గాలి నూకరాజు చిట్లూరి సర్వేశ్వరరావు నౌడు సత్య నూకరాజు, చిట్లూరి సుబ్బారావు, చింతకాయల అచ్చిరాజు షేక్ షాను చొప్పెర్ల లక్ష్మీ నారాయణ తదితర ప్రముఖులు పాల్గొని ప్రసాద వితరణ చేసి కార్యక్రమాలను విజయవంతం చేశారు అని తెలియజేశారు.

# ఏలూరులో డ్రోన్ ద్వారా నిఘా - అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు గస్తీ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై ఏలూరు పరిధిలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించే లక్ష్యంతో పోలీసులు ఆధునిక పద్ధతిలో డ్రోన్ కెమెరా గస్తీని నిర్వహించారు. ఈ ప్రత్యేక గస్తీని ప్రధానంగా పట్టణంలోని రద్దీ ప్రాంతాలు, నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాలు, కాలనీల వెనుక భాగం ,అక్రమ కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న రహస్య స్థావరాలపై నిఘా ఉంచడానికి చేపట్టారు. డ్రోన్ కెమెరాలు వినియోగించడం వలన పోలీస్ సిబ్బంది నేరుగా చేరుకోలేని ప్రాంతాలను కూడా సులభంగా పర్యవేక్షించవచ్చు.

ఇది విద్యా సంస్థల వద్ద ,బహిరంగ ప్రదేశాలలో విద్యార్థిని,మహిళాపై ఆకతాయిలు వేధింపులకు గురి చేయకుండా చట్టవిరుద్ధ సమావేశాలు వంటి వాటిని గుర్తించడానికి ఉపయోగపడుతుంది.ఈ డ్రోన్ నిఘా ద్వారా ఏలూరు జిల్లా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి శాంతి భద్రతలను పటిష్టం చేస్తున్నారని,అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



# సాయిబాబా మందిరంలో అనుమానా స్పద స్థితిలో మృత దేహం లభ్యం



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు 1వ పట్టణ పరిధిలో షిరిడి సాయిబాబా మందిరంలో మృతదేహం కలకలం. పిలాస్ పేటకు చెందిన డొల్లలక్ష్మణ రావు(55)గా గుర్తించిన పోలీసులు. సంఘటన స్థలానికి చేరుకొని 1వ టౌన్ పట్టణ సిఐ సత్య నారాయణ, సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు.

గర్భగుడిలో మృతదేహం ఉండడంతో అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో వైభవంగా సామూహికంగా నోములు





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ వారి సహాయ సహకారంతో శనివారం కైలాస గౌరీ నోము, చిత్రగుప్తుడు నోము, కమలవొత్తులు నోములు వేదమంత్రాల నడుమ ఆలయ పురోహితులు వైభవంగా పూజాదీ క్రతువు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సుమారు100 మంది మహిళలు ఈ పూజాధి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంనకు వనిత క్లబ్ అధ్యక్షురాలు చొప్పర్ల రుక్మిణి నాగరామలక్ష్మి, కార్యదర్శి కారుమూరి సునీత, కోశాధికారి నున్న సత్య, రీజనల్ చైర్ పర్సన్ ఆలపాటి అచ్యుత లక్ష్మి, వనిత క్లబ్ సభ్యులు కేదారశెట్టి సుజాత పొనగంటి ప్రభావతి, కొండూరి పద్మలత, పసుమర్తి హారిక, పొన్నగంటి స్వర్ణకాంతి తదితరులు పాల్గొన్నారు. వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి అనిల్ వారి కమిటీసభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అన్నప్రసాదాలు అందజేశారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు జి. పంగిడిగూడెం విద్యార్థులు ఎంపిక

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో పెదవేగి నందు నిర్వహించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థాయి అండర్ 14,అండర్ 17 సంవత్సరాల బాలబాలికల సాఫ్ట్బాల్, బేస్ బాల్ నందు నిర్వహించిన ఎంపికలో జంగారెడ్డిగూడెం మండలం జి. పంగిడిగూడెం విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 14 సంవత్సరాల బాలికల విభాగంలో 8 వ తరగతి విద్యార్థులు ఎ.హారిక, బి. స్వాతి ,అండర్ 17 సంవత్సరాల బాలికల విభాగంలో ఎం.ప్రసన్న, డి. భార్గవి 9వ తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.సుధాకర్ రెడ్డి తెలియజేశారు.విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు వ్యాయామ డి బాబు రాజేంద్రప్రసాద్ ను గ్రామ సర్పంచ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు కూటమి నాయకులు అభినందించారు.

## ఐటీడీఏ పీవో రాములు నాయక్ పై చర్యలు తీసుకోవాలి : సిపిఎం డిమాండ్

ఏలూరు,మేజర్ న్యూస్ : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పరిహారం విషయంలోని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐటీడీఏ పీవో రాములు నాయక్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ తరఫున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి వారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కుక్కునూరు మండలానికి చెందిన కూటమి నాయకులతో కలిసి ఐటీడీఏ పీవో రాములు నాయక్ నిర్వాసితుల నుండి పెద్ద ఎత్తున కమిషన్ రూపంలోని దండుకుంటున్నారని, దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు . సర్వం కోల్పోయిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా ఉండాల్సిన ఐటీడీఏ పిఓ నిర్వాసితుల్ని కమిషన్ ఇవ్వకపోతే మీ మీద క్రిమినల్ కేసులు పెట్టి జైల్లో పెట్టేస్తానని బెదిరిస్తున్నారని రవి ఆరోపించారు. స్థానిక కూటమి నాయకులతో మీరు మాట్లాడుకుని సెటిల్మెంటు చేయాలని పిఓ చెప్పటం చూస్తుంటే ఐటీడీఏ పీవో అవినీతికి అధికార పార్టీ అండదండలు ఉన్నాయనే విషయం స్పష్టం అవుతుందని అన్నారు. ఈ విషయంలో అధికార కూటమి పార్టీ లో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి ఏం సమాధానం చెబుతాయని ఆయన ప్రశ్నించారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కుక్కునూరు సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి నిర్వాసితులకి న్యాయం చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీగా నిర్వాసితులను ఐక్యం చేసి పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## వాహనదారులు నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

– ఎస్ఐ చినబాబు




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందనిజడ్డంగి ఎస్సై చినబాబు హెచ్చరించారు.శనివారం జడ్డంగిచెక్‌పోస్ట్ వద్ద అయన వాహనాల తనిఖీ చేశారు. వాహన దారుల వద్ద వాహన సంబంధిత పత్రాలు వంటి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ మరియు ప్యాల్యూషన్ సర్టిఫికేట్లుపరి శీలించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారికి మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం ఛలాన్లు విధించారు.

అలానే వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.హెల్మెట్ మరియు సీటు బెల్ట్ వాడకం, వేగ పరిమితి పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, మొబైల్ ఫోన్ వాడకూడదని సూచించారు. ప్రజల ప్రాణ రక్షణకు రోడ్డు భద్రతా నియమాలు ఎంత ముఖ్యమో వివరించి, ప్రతి ఒక్కరు వాటిని కచ్చితంగా పాటించాలని ఎస్ఐ చినబాబు సూచించారు.

# తగ్గిన నేరాల సంఖ్య : ఐజి అశోక్ కుమార్,ఎస్పి శివ కిషోర్





**నూజివీడు,మేజర్ న్యూస్ :** ఐజీ జివిజి అశోక్ కుమార్ నూజివీడు రూరల్ సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ చేశారు. ఏలూరు రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) జి.వి.జి. అశోక్ కుమార్ నూజివీడు రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ నిర్వహించారు.ముందుగా అశోక్ కుమార్ కి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.అనంతరం సర్కిల్ పరిధి లోని సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఇప్పటి వరకు నూజివీడు రూరల్ సర్కిల్ పరిధిలో నమోదు చేసిన కేసులలో దర్యాప్తులో ఉన్న కేసుల్లో దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయుట కొరకు తగిన సూచనలు,ఆదేశాలు ఇచ్చారు.

నేరాల నియంత్రణలో టెక్నాలజీ వినియోగంపై, కేసులు నమోదు, దర్యాప్తులలో సిబ్బందికి దశ, దిశ, ఆదేశాలు ఇచ్చారు.జిల్లా వ్యాప్తంగా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని ఐజీ సంతృప్తి వ్యక్తం చేశారు.ఇది పోలీస్ సిబ్బంది సమష్టి కృషికి నిదర్శన మన్నారు.టెక్నాలజీ వినియోగం ఇటీవల నూజివీడు రూరల్,పట్టణ పరిసర ప్రాంతాల్లో నమోదైన చోరీ కేసుల ఛేదనలో సిబ్బంది చూపిన ప్రతిభను,ముఖ్యంగా టెక్నాలజీ సహాయాన్ని సమర్థవంతంగా వినియోగి ంచిన తీరును ఆయన ప్రశంసించారు. ప్రజల్లో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దీని ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. కోర్టు మానిటరింగ్ విభాగాలు చేస్తున్న కృషిని మెచ్చుకుంటూ, కేసులలో శిక్షలు పడిన రేటు పెరగడం వ్యవస్థ పటిష్టతకు నిదర్శనమని తెలిపారు.ఈ ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.ఏలూరు రేంజ్ ఐజితో పాటు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ నూజివీడు డిఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ సత్య శ్రీనివాస్ టౌన్ ఇన్స్పెక్టర్, శ్రీ కె రామకృష్ణ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి పోలీస్ స్టేషన్ల ఎస్సైలు. సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ భగవానుడికి కనకదాస గొప్ప భక్తుడు

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఆధునిక కవి, స్వరకర్త, సంగీతకారుడు, సామాజిక తత్వవేత్త శ్రీ భక్త కనకదాస జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమనకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆధునిక కవి స్వరకర్త, సంగీత కారుడు, సామాజిక తత్వవేత్త శ్రీ భక్త కనకదాసు జయంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించటం జరుగుచున్నదన్నారు. శ్రీకృష్ణ భగవానునికి కనకదాసు గొప్ప భక్తుడని ఆధునిక కవిగా ప్రజలలో భక్తి సామాజిక బాధ్యత సంవత్సరం పెంపొందిస్తూ ఆయన చేసిన కీర్తనలు ఆ మహనీయుడు మార్గం సదా ఆచరణీయమని అన్నారు. శ్రీకృష్ణుడికి గొప్ప భక్తునిగా ఉండేవారని, ఆయన కర్ణాటకలోని గొప్ప భక్తుడు, సంగీత కారుడు, స్వరకర్త, సంగీతం కోసం కన్నడ భాషలో రచించిన కీర్తనలు వలన బాగా పాచుర్యం పొందారన్నారు.ఈ కార్యక్రమంలో భీమవరం శాసనసభ్యులు మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ శ్రీ కనకదాసు వంటి మహానుభావులు జీవిత విశేషాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏవి సూరిబాబు, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సఖి సురక్ష శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



**– మెప్మా ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహణ : జిల్లా కలెక్టర్**

**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం మున్సిపాలిటీ ఆవరణలో శనివారం మెప్మా ఆధ్వర్యంలో నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ సహకారం, ఈ–వైద్య ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన ‘సఖి సురక్ష’ వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కుటుంబ శ్రేయస్సు అని, స్వయం సహాయక సంఘాల మహిళల శారీరక, మానసిక, పోషకాహార ఆరోగ్యాన్ని కాపాడి,వారి ఆర్థిక సుస్థిరత సాధించడమే సఖి సురక్ష కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు. శనివారం భీమవరం లోని పురపాలక కార్యాలయం ఆవరణలో, రెండో పట్టణంలోని 37వ వార్డు మున్సిపల్ కమ్యూనిటీ హాలు పురపాలక పాఠశాలలో, తణుకు రైల్వే స్టేషన్ దగ్గర రోటరీ క్లబ్ లో నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. 9న పాలకొల్లులోని మెప్మా విభాగం 22వ వార్డులోని కొత్తపేట అర్బన్ కమ్యూనిటీ హాలులో, 11న నరసాపురంలోని మెప్మా భవనంలో వైద్య శిబిరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు.ఈ వైద్య శిబిరాలు ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు,రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బుల ప్రమాదం, పోషకాహార లోపాలు, రక్తహీనత, విటమిన్ లోపం, ప్రోటీన్ లోపం,రొమ్ము, గర్భాశయం, నోటి క్యాన్సర్ ముందస్తు గుర్తింపు,డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి, కౌన్సిలింగ్ అవసరాలకు సూచనలు,అవసరమైతే ల్యాబ్లో పరీక్షలు చేస్తారని తెలిపారు. శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజ నేయులు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడి వారి ఆర్థిక సుస్థిరత సాధించడమే” సఖి సురక్ష” కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మెప్మా పీడీ హెబ్సిబా,తహసిల్దార్ రావి రాంబాబు, కలెక్టరేట్ పరిపాలనాధికారి, ఈ – వైద్య సంస్థ ప్రముఖ వైద్యులు సురేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**– రాజ్యసభ సభ్యులు ‘పాకా’కు వినతి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** రాజ్యసభ సభ్యులు, బిజెపి జాతీయ నాయకులు పాక సత్యనారాయణ ని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జి.జె.ఎ స్టీవెన్ కలిసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ మంత్రి తో ప్రాతినిధ్యం చేయవలసిందిగా కోరారు. పాక సత్యనారాయణ మాట్లాడుతూ మంత్రికి లెటర్ పెట్టడం జరిగిం దని, అదే విధంగా మాట్లాడటం జరిగిందని, వచ్చేవారం ఢిల్లీ వెళ్లి స్వయంగా మంత్రితో చర్చించి,తప్పనిసరిగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి నుండి మినహాయింపు వచ్చే విధంగా గట్టి ప్రయత్నం చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణకి ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని స్టీవెన్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో శరవేగంతో అభివృద్ధి

**– మాట’ అసోసియేషన్ సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ**



**తణుకు,మేజర్ న్యూస్ :** న్యూజిలాండ్ దేశంలోని బ్లాక్ హౌస్ బే కమ్యూనిటీ సెంటర్లో శనివారం నిర్వహించిన మన ఆంధ్రా తెలుగు అసోసియేషన్ (మాట) కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవాసాంధ్రులతో భేటీ. నిర్వహించి వారితో ముచ్చటించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన టీడీపీ నాయకుడు చిరంజీవి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని దర్భగూడెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బుడుపుటి చిరంజీవి శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు.

మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పార్టీ గురించి చర్చించినట్లు తెలిపారు. తాను తెలిపిన అంశాలపై ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.